క్లుప్తంగా

రోడ్డుకు మరమ్మతులు



వర్ని: భారీ వర్షాల మూలంగా దెబ్బతిన్న జాకోరా జలాల్పూర్ ప్రధాన రహదారి రోడ్డుకు ఆదివారం అధికారులు మరమ్మతులు చేశారు. కూనిపూర్ క్యాంప్ శివారులో భారీ వర్షాల మూలంగా రోడ్డు దెబ్బ తినడంతో అధికారులు రోడ్డుపై పైపులు వేసి మరమ్మతులు చేశారు. దీంతో వర్ని నుంచి బడాపహాడ్‌కు రాకపోకలు ప్రారంభమయ్యాయి.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు



వేల్పూర్: వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో గజ్జ రాజవ్వ(78) ఆదివారం మరణించడంతో ఆమె కూతురు గజ్జ అనిత తలకొరివి పెట్టింది. రాజవ్వకు కొడుకులు లేరు. ఇద్దరు కూతుళ్లు ఉండగా, చిన్న కూతరు అనిత తల కొరివి పెట్టింది.

చెరువులకు జలకళ



వేల్పూర్ : భారీ వర్షాలకు మోతె పెద్ద చెరువు అలు గు పారుతూ జలకళ సంతరించుకుంది. పచ్చలనడ్కుడ బుగిగెడు చెరువు మిగులు నీటితోపాటు, వరదనీరంతా మోతె పెద్దచెరువుకు చేరడానికి మాటు కాలువ నిర్మించడంతో దాని ద్వారా వర్షపునీరు ప్ర వహించి పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండింది. మండలంలో పెద్ద చెరువుల్లో మోతె చెరువు మాత్ర మే పూర్తిగా నిండింది.పడగల్, వెంకటాపూర్ చెరువులకు మరికొద్ది నీరు వస్తే నిండుతాయి. నడ్కుడ చెరువుకు నీటి సరఫరా వచ్చే పెద్దవాగు మాటు కా లువకు చింతలూరు వద్ద గండి పడింది. వేల్పూర్, జాన్కంపేట్ చెరువులు కూడా నిండాయి. మిగితా గ్రామాల చెరువులు కూడా నిండే దశలో ఉన్నాయి

కోటగిరిలో వైద్య శిబిరం



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘంలో ఆదివారం ఉచిత వెద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అమృత ట్రూలైసెన్స్ ఆస్పత్రి, తెల్ల రవన్న యువసేన, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సుధాకర్, జనరల్ ఫిజీషియన్ షేక్ షావలి, పీడియాట్రిక్ విఘ్నేశ్వర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావ్ , బీఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ ,మోరే కిషన్, సమీర్ ,శ్యాంసుందర్ గౌడ్ ,శంకర్ గౌడ్ ,నజీర్, కప్ప సంతోష్ ,అరుణ్ గౌడ్, చిన్న అరవింద్ ,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆదివారం బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. పీఎం నరేంద్ర మోదీ తల్లిపై రాహుల్‌గాంధీ అనుచిత వాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పట్టణ బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. అక్రమ అరెస్టులతో నిరసనలు ఆపలేరన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి నాయక్, కలిగోట ప్రశాంత్, చిన్‌రెడ్డి, ప్రసన్నగౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌లో స్వచ్ఛ భారత్

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కాగ పాఠశాల ఆవరణ లో పెరిగిన పిచ్చి మొక్కలను, చెట్లను,ముళ్ల పొదలను, చెత్తచెదారంను తొలగించారు. వంటగది, మరుగుదొడ్ల నాచు తొలగించి, మంచి నీటి ట్యాంక్‌ను శుభ్ర పరిచారు. ఆర్మూర్ మహాత్మ సేవా సంస్థ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ మాట్లాడారు. హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, సంస్థ సభ్యులు ఉన్నారు.

ఆర్మూర్‌లో కుక్కల బెడద

- భయాందోళనలో ప్రజలు
- ప్రతిరోజు సుమారు 10 మందిపై కుక్కల దాడి



కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారులు



హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఓ పాఠశాల ముందు వీధికుక్కలు



33వ వార్డులో ..

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని 36వ వార్డుల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. పట్టణంలో ని హౌసింగ్ బోర్డ్ రోడ్ లో కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతోంది. స్పైల్ స్కూల్, వైష్ణవి టవర్స్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో కుక్కల గుంపులు తిరుగుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నా రు. వాహనదారుల వెంట కుక్కలు పడుతున్నాయి.

ముగ్గురిపై ..

పట్టణంలోని పంతురోడ్డులో ఆదివారం సాయంత్రం ముగ్గురిపై కుక్కలు దాడి చేశాయి. ఆరుబయట కుర్చున్న చిన్నారులు రాజ్‌వీర్, నిశాంత్, ఆరోషి తలపై కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. దీంతో స్థానికులు వెంటనే కుక్కలను తరిమికొట్టారు.

డేంజర్ జోన్‌గా హౌసింగ్‌బోర్డ్ రోడ్

హౌసింగ్‌బోర్డు రోడ్‌లో స్కూల్‌లు, ఆస్పత్రిలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు, ప్రజలు రాకపోకలు అధికంగా ఉంటాయి. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్లేవారిని, పిల్లలను స్కూల్‌కు వదిలి వెళ్లడానికే వెళ్లే తల్లిదండ్రులు కుక్కలతో భయపడుతున్నారు. కుక్కల కారణంగా హౌసింగ్ బోర్డ్ రోడ్ డేంజర్ జోన్‌గా మారిపోయింది. కుక్కల సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖకు ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో లక్ష ఎకరాల్లో పంట నష్టం

- సోయాకు రూ. 70 వేలు, వరికి రూ. 50 వేల నష్ట పరిహారం చెల్లించాలి
- అఖిల భారత రైతు ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్



నీలాలో పంటలను పరిశీలిస్తున్న ప్రభాకర్

రెంజల్(బోధన్): ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో సుమారు లక్ష ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లిందని అఖిల భారత రైతు ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నీలా, కందకుర్తి, బోర్గాం గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా వ్యవసాయ శాఖ ప్రాథమికంగా సర్వే నిర్వహించి జిల్లాలో 41 వేల పంటలు నీట మునిగినట్లు నిర్ధారించారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో తాము పర్యటించడంతో పాటు సర్వే నివేదికల ఆధారంగా లక్ష ఎకరాలకు పైగా వరి, సోయా, పత్తి, చెరుకు పంటలు నీట మునగడంతో సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పది రోజుల్లో చేతికి రావాల్సిన పంటలు వరదలతో కొట్టుకుపోయాయని అన్నారు. ప్రభుత్వ అధికారులకు, అధికార పార్టీ నాయకులకు రైతులను ఆదుకోవాలనే తాపత్రయం కనిపించడంలేదని విమర్శించారు. బాధిత రైతులను పరామర్శించే సమయం నాయకులకు లభించడంలేదని దుయ్యబట్టారు. వర్షాలకు ఇళ్లల్లోని నిత్యావసరాలు, దుస్తులు తడిసి ముద్దాయ్యాయని పేర్కొన్నారు. విష జ్వరాలు రాకుండా గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం కాపాడాలని సూచించారు. పంటలకు బీమా వర్తించే విధంగా ఆదేశాలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలన్నారు. వరదలతో పంటలను నష్టపోయిన రైతులకు వరికి రూ. 50 వేలు, సోయాకు రూ. 70 వేల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవారాం, జిల్లా, మండల ప్రతినిధులు గుమ్ముల గంగాధర్, పుట్టి నాగన్న, రమేష్, రాజేశ్వర్, నసీర్, ఒడ్డెన్న, బాజీరావ్, పాశం రమేశ్‌లతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



సరుకులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

బోధన్ : వరద ప్రభావిత గ్రామాల బాధితులకు అండగా నిలుస్తామని లయన్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ గవర్నర్ పోలవరపు బసవేశ్వర్‌రావు అన్నారు. ఆపత్కాలంలో తమ వంతుగా సహాయ కార్యక్రమాలు చేపడుతామన్నారు. మంజీర నది వరదతో సాలూర మండలంలోని మందర్నా, ఖాజాపూర్, హున్సా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అచన్‌పల్లి, తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాలూర మండలలోని మందర్నా గ్రామంలో వరద బాధిత వంద కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను ప్రతినిధులు పంపిణీ చేశారు. ప్రకృతి విపత్తు సందర్భంలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ స్పందించి చేయుత అందిస్తుందన్నారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తాలూకా శాఖ అధ్యక్షుడు సాంబిరెడ్డి మాట్లాడుతూ తమ అసోసియేషన్ తరపున 5 క్వింటాళ్ల బియ్యం బాధిత కుటుంబాలకు అందిస్తామని తెలిపారు. క్లబ్ జోన్ చైర్మన్ కరుటూరి రామకృష్ణ, ప్రతినిధులు ఇల్టెపు శంకర్, సురేష్, రమణారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, మిద్దెల రాజు, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధగయ స్థలాన్ని బౌద్దులకే కేటాయించాలి



వేల్పూర్ : బీహార్ రాష్ట్రంలోని బుద్దగయ స్థలాన్ని బౌద్దులకే కేటాయించాలని ఆదివారం మండల కేంద్రంలో అంబేడ్కర్ సంఘం నాయకులు వారికి సంఘీభావం ప్రకటిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆ స్థలం కోసం బౌద్దులు 200 రోజుల నుంచి దీక్షలు నిర్వహిస్తున్నా అక్కడి ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. బీహార్ ప్రభుత్వం ఆ స్థలాన్ని బౌద్దులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఏవైఏ నాయకులు ప్రభాకర్, బాబూరావు, పాల్‌రాజ్, శివకృష్ణ, నారాయణ పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి: బీబీపాటిల్



కల్లూర్ శివారులో నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

రుద్రూర్: భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ డిమాండ్ చేశారు. పోతంగల్ మండలం కొడిచర్ల, కల్లూర్, పోతంగల్, సుంకిని శివారులో ఆయన బీజేపీ నాయకులతో కలిసి పర్యటించారు. వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తే రైతులకు మేలు జరిగేదన్నారు. వరద నష్టం వివరాలను అధికారులు త్వరగా సేకరించి ప్రభుత్వానికి పంపాలన్నారు. సిరిపూర్ శివారులో నీట మునిగిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేపట్టి విద్యుత్ సమస్య తీర్చాలని ఫోన్ చేసి అధికారులను కోరారు. ఆయన వెంట బాన్సువాడ నియోజక వర్గ బీజేపీ నాయకులు శ్రీనివాస్ ఖర్గె, కోనేరు శశాంక్, పోతంగల్, కోటగిరి, రుద్రూర్ మండలాల బీజేపీ అధ్యక్షులు భజరంగ్ హన్మాండ్లు, ఎముల నవీన్, అలపాటి హరికృష్ణ , మండల బీజేపీ నాయకులు ప్రకాష్ పటేల్, సూదం అశోక్ తదితరులున్నారు.

హంగర్గలో అధికారులు, నాయకుల పర్యటన



రైతులను వివరాలు అడుగుతున్న టీపీసీసీ డెలికేట్ గంగాశంకర్

బోధన్‌రూరల్ : శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్, మంజీర వరదతో ముంపునకు గురై తేరుకుంటున్న హంగర్గ గ్రామంలో ఆదివారం వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నాయకులు పర్యటించారు. డీఎంహెచ్‌వో రాజశ్రీ పర్యటించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్యం, మందులు అందించేలా చర్యలు చేపట్టారు. వ్యవసాయ అధికారులు పర్యటించి నీట మునిగిన పంటల వివరాలను సేకరించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పర్యటించి దెబ్బతిన్న ఇళ్లను, పంటలను పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను టీపీసీసీ డెలికెట్ గంగాశంకర్ పరిశీలించారు. బీఆర్ఎస్ నాయకులు, ఎన్‌డీసీసీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి హంగర్గ రైతులు, బాధితులతో మాట్లాడారు.

శాంతించిన గోదారి..వరద తెచ్చిన నష్టం



విరిగిపడిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



ఆశ్రమంలో చేరిన బురదను తొలగిస్తున్న భక్తులు

రెంజల్(బోధన్): మండలంలోని కందకుర్తి పుష్కర క్షేత్రంలోని సీతారాం త్యాగి మహరాజ్ ఆశ్రమం పూర్తిగా బురదతో నిండిపోయింది. క్షేత్రంలోని విద్యుత్ స్తంభం విరిగి రోడ్డు పై పడింది. పుష్కరక్షేత్రానికి చేరుకునే మార్గంలో అనేక ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలు ధ్వంసమయ్యాయి. ఆదివారం గోదావరి నది శాంతించడంతో భక్తులు ఆశ్రమానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు.

ధ్వంసమైన అంతర్రాష్ట్ర రహదారి



కందకుర్తి వద్ద ధ్వంసమైన అంతర్రాష్ట్ర రహదారి

రెంజల్(బోధన్): వరదలు పంటలతో పాటు రోడ్లను ధ్వంసం చేశాయి. గోదావరి ఆదివారం శాంతించింది. దీంతో తెలంగాణ-మహారాష్ట్రల మధ్య రెంజల్ మండలం కందకుర్తి వద్ద గల అంతర్రాష్ట్ర వంతెనపై నుంచి వరద ఉధృతి తగ్గింది. వంతెనకు ఆనుకుని దిగువన గల ఎస్సారెస్పీకి వరద నీరు చేరుకుంటుంది. వరద ప్రవాహం తగ్గడంతో వంతెనకు ఆనుకుని ఉన్న అంతర్రాష్ట్ర రహదారి ధ్వంసమై, బీటీ తేలి పెద్ద గుంత ఏర్పడింది. వంతెనతో పాటు కందకుర్తి గ్రామంలోని మూల మలుపు వరకు రహదారి మరమ్మతులను మహా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.ఈ అధికారులు పరిశీలించిన ఏర్పడిన గుంతకు మరమ్మత్తులు నిర్వహిస్తేనే రాకపోకలు సాగుతాయి.

విభిన్న రూపాయ.. వినాయకాయ

- ఆకట్టుకుంటున్న విగ్రహాలు
- మండపాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నిర్వాహకులు



ఆర్మూర్‌లోని దయానంద్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని వివిధ మండపాల నిర్వాహకులు విభిన్న రకాల వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దయానంద్ నగర్‌లో మహాదేవ్ యూత్ ఆధ్వర్యంలో రాధాకృష్ణ వేషధారణలో దండియా ఆడుతున్న వినాయక విగ్రహం, పోచమ్మకాలనీలో కోర్టు మాదిరి, చినబజార్‌లో క్యారమ్ ఆడుతున్న వినాయకుడు విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాలను నిర్వాహకులు రాత్రిసమయంలో విద్యుత్ దీపాలతో సెట్టింగ్స్‌తో తీర్చిదిద్దడంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. దీంతో విభిన్న వినాయక విగ్రహాలను వీక్షించేందుకు ప్రజలు తరలివస్తున్నారు. అలాగే మండపాల నిర్వాహకులు అన్నదానాలు నిర్వహిస్తున్నారు.

బాల్కొండలో మణికంఠుని రూపంలో

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలో నవయువ సేవా సమితి మట్టి గణపతిని మణికంఠుని రూపంలో పూజిస్తున్నారు. మండల కేంద్రంలో పోచమ్మ గల్లీకి చెందిన నవయువ సేవా సమితి ఆధ్వర్యంలో గత 21 ఏళ్లుగా మట్టి గణపతినే ఏర్పాటు చేస్తున్నారు. ఈ వినాయకమండపం వద్ద డీజే సౌండ్ ఉండదు. కేవలం భజన కీర్తనలతోనే పూజిస్తారు. మహిళలు కూడ భజన కీర్తనాల్లో పాల్గొంటారు. ఈ వినాయక మండప నిర్వహణ ఆదర్శంగా నిలుస్తోంది.



పోచమ్మ కాలనీలో ..



చిన్నబజార్‌లో ఈగల్ యూత్ ఆధ్వర్యంలో ..



బాల్కొండలో మణికంఠుని రూపంలో ..

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఉమ్మడి జిల్లా నాయకులు



సన్మానిస్తున్న నాయకులు

బోధన్: ఇటీవల నూతనంగా ఎన్నికైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో ఆ పార్టీ ఉమ్మడి జిల్లా నాయకుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారని బోధన్ కు చెందిన నాయకులు తెలిపారు.పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లి పార్టీబలోపేతానికి పాటుపడాలని తెలిపారని వివరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, ప్రతినిధి నీరడి ఈశ్వర్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సింగాడే పాండు,హరిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి సంతోష్, బోధన్ నియోజక వర్గ ఇన్‌చార్జి నీరడి రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జన శోభాయాత్ర



రుద్రూర్‌లో శోభాయాత్రలో చిన్నారుల డ్యాన్స్

రుద్రూర్/వర్ని: రుద్రూర్ మండలం అంబం (ఆర్), చిక్కడపల్లి, రుద్రూర్ గ్రామాల్లో, వర్ని మండల కేంద్రంలో ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జన శోభాయాత్ర ఆదివారం ప్రధాన వీధుల గుండా ఘనంగా కొనసాగింది. పిల్లలు, యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.



నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



శోభాయాత్రలో కోలాటాలు వేస్తున్న మహిళలు



వర్ని మండల కేంద్రంలో..

పూజలందుకుంటున్న వినాయకులు



రుద్రూర్ సార్వజనిక్ వినాయకుడిని కూరగాయలతో అలంకరించిన దృశ్యం



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

రుద్రూర్/ఆర్మూర్‌టౌన్/రెంజల్/వేల్పూర్/బోధన్ : రుద్రూర్ మండల కేంద్రంలోని సార్వజనిక్ గణేశ్ మండలి సిద్ధి వినాయకుడి డైమండ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా ఆదివారం వినాయకుడిని వివిధ రకాల కూర గాయలతో (శాకాంబర) అలంకరించారు. కుంకుమార్చన, గణపతి హోమం నిర్వహించారు. గుడిమెట్ల ధర్మ పీఠం సద్గురు మహదేవ్ స్వామి భక్తులకు ప్రవచనం ఇచ్చారు. శ్రీ గణనాథుని వృత్తాంతంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం రౌండ్ చైర్, చెంచా గోటి పోటాలను ఏర్పాటు చేశారు. రెంజల్ మండలం పలు గ్రామాల్లోని మండపాల్లో ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహించారు. ఆర్మూర్‌లోని దయానంద్ నగర్ కాలనీలో మున్నూర్‌కాపు నడింపంతా ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద, వేల్పూర్ మండలం పడగల్ లో నిర్వహించిన కుంకుమార్చన పూజల్లో మహిళలు పాల్గొన్నారు. ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసియేషయన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహాగణపతి యజ్ఞం నిర్వహించారు.ఈ యజ్ఞంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల శ్రీధర్, జెస్సు అనిల్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.



భక్తులకు ప్రవచనం ఇస్తున్న మహదేవ్ స్వామి



పడగల్‌లో పూజలు నిర్వహించిన మహిళలు



యజ్ఞంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి